1993 నుంచి 2013 వరకు వెలువడిన **నడుస్తున్న చరిత్ర** కు నేటి రూపం

సంపుటి : 5
సంచిక : 12
పుటలు : 52
రు. 20 లు
తెనాలి

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు

ఫిబ్రవరి 2020







తెలుగు, తెలుగేతర
గిరిజన తెగల
భాషా సాహిత్య
నిర్మాణ విశేషాలు



భూమిమీద అతిపెద్ద
హిందూ దేవాలయంగా
పేరుగాంచిన
'అంగ్‌కార్ వాట్
కాంబోడియా
జాతీయ పతాకంపై
నెలకొని ఉంది. వివరాలకు
'జగమునేలిన తెలుగు'
ధారావాహికను
నెలనెలా చదవండి

## ఉద్యమాలతోనే అమ్మనుడుల సాధికారిత

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

సంపాదకుడు : డా॥ సామల రమేష్‌బాబు 9848016136

తోడ్పాటు : డా॥ గారపాటి ఉమామహేశ్వరరావు,
డా॥ వెన్నిసెట్టి సింగారావు, డా॥ సుందర్ కొంపల్లి, రహ్మానుద్దీన్ షేక్,
సరస్వతుల రామనరసింహం(సరసి), తమ్మా శ్రీనివాసరెడ్డి


◆ తెలుగు అభివృద్ధి, సాధికారతల కోసం...
◆ తెలుగు భాషోద్యమ నిర్మాణం కోసం...
◆ ఆంధ్ర, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ ఉన్న తెలుగువారి కోసం...



ఫిబ్రవరి 2020

## రచయితలకు సూచనలు

తెలుగు భాష, సాహిత్యం,సాంస్కృతికతలతో పాటు తెలుగువారి చరిత్రకూ, సంస్కృతికీ, సాధికారతకూ, ప్రగతికీ చెందిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై రచనలకు స్వాగతం. వ్యాసం, కథ, వచన కవిత, పాట –రచనను ఏ రూపంలోనైనా పంపవచ్చు.

1. వ్యాసాలు ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకూడదు. కథ 3 పుటలకు మించకూడదు. కవితలు 20 నుంచి 30 పంక్తులకు మించకూడదు. విమర్శలు విషయం పైనే ఉండాలి గాని వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. సరళమైన తెలుగులో వ్రాయాలి.

2. రచనలను యూనికోడ్‌లో గాని, అనుఫాంట్స్‌లో గాని టైప్ చేసి పి.డి.ఎఫ్ మరియు వి.ఎం.డి. రెండింటిలోనూ పంపాలి. లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్‌చేసి *editorammanudi@gmail. com* కు పంపాలి. కొరియర్ / రిజిష్టర్డ్ / సాధారణ పోస్టులో కూడా పంపవచ్చు.

3. రచనతో పాటు పోస్టల్ చిరునామా, ఫోన్ నంబరు, ఉంటే ఇ–మెయిల్ చిరునామా కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము.

4. రచన స్వంతమేనని, ఇతర పత్రికల కుగాని, ఇంటర్నెట్ పత్రికలకుగాని పంపలేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రాన్ని తప్పనిసరిగ రచనతో జోడించాలి. ముందుగా సోషల్ మీడియాలో పెట్టిన రచనలను ప్రచురణకు స్వీకరించలేము.

వలగూడు (ఇంటర్నెట్)లో *www.ammanudi.org* చూడండి.

## లోపలి పుటలలో....


| | | | |
|---|---|---|---|
| సంపాదక హృదయం: | ఉద్యమాలతోనే అమ్మనుడులకు సాధికారిత... | | 07 |
| ఉద్యమం : | ప్రైవేటు రంగంలో కూడా.. | రమేష్ పట్నాయక్ | 09 |
| అమ్మనుడుల పండుగ : | స్థానికభాషలే ... | ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు | 12 |
| ఉద్యమం : | తెలుగు మాధ్యమ విద్య... | డా॥ దాసరి రామకృష్ణ ప్రసాదు | 14 |
| ఉద్యమం : | సృజనాత్మక శక్తులు.. | దివికుమార్ | 19 |
| సంప్రదాయం–సాధికారిత: | తెలుగు, తెలుగేతర... | డా॥ పి. శివరామకృష్ణ | 21 |
| అమ్మనుడుల పండుగ: | అక్షర స్రవంతి | డా॥ సిరి | 27 |
| సాహిత్యరంగం : | విహారిగారి వసుధైక కుటుంబం | మధురాంతకం నరేంద్ర | 36 |
| యాత్రా సాహిత్యం : | ఆమె లేఖలు : | డా॥ కాళిదాసు పురుషోత్తం | 40 |
| చరిత్ర | ఓరుగల్లు యోధులు ముసునూరి | యడ్లపల్లి అమర్‌నాథ్ | 42 |
| పిట్టచూపు : | రాజ్యాంగంపై ప్రమాదం.. | చలసాని నరేంద్ర | 44 |
| పుస్తక సమీక్షలు: | | ఎం.వి.శాస్త్రి | 49 |
| | | డా॥ వెలువోలు నాగరాజ్యలక్ష్మి | 50 |
| | | | 50 |
| నవల : | జగమునేలిన తెలుగు– 6 | డి.పి.అనూరాధ | 31 |
| ధారావాహికలు : | సొతంత్రకాల సదువులు–9 | నంద్యాల నారాయణరెడ్డి | 46 |
| | జోగిని మంజమ్మ ఆత్మకథ–7 | రంగనాథ రామచంద్రరావు | 37 |
| కవితలు : | గురజాడ | జి.నరసింహమూర్తి | 26 |
| | ఋతం | ఎస్.కాశింబి | 30 |
| | భాష | ఎస్.ఆర్.పృథ్వి | 30 |



| కార్టూన్లు | రేఖాచిత్రాలు | కంప్యూటరీకరణ |
|---|---|---|
| సరసి | పావులూరి చిదంబరేశ్వరరావు | లంకె జనార్దన్ |


**'అమ్మనుడి'లో ప్రచురణకై వార్తలు, ఫోటోలు, రచనలను కొందరు వాట్సప్ (WhatsApp) లో పంపుతున్నారు. వాటిని ప్రచురణకు స్వీకరించలేము. దయచేసి కొరియర్‌లో / రిజిస్టర్డ్ పోస్టులో, లేదా editorammanudi@gmail.com కు పంపించండి. – సంపాదకుడు**


రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా:
సంపాదకుడు: **అమ్మనుడి**, జి–2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి,
మాచవరం,విజయవాడ–520004.
కార్యాలయం : *0866-2439466* సంపాదకుడు : *9848016136* *e-mail* : editorammanudi@gmail.com


రచయితల అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

రమేష్ పట్నాయక్
9440980396

# ప్రైవేటు రంగంలో కూడా మాతృభాషా మాధ్యమాన్ని అమలుచేయాలి!

గత మూడు నెలల కాలంలో పాఠశాలలలో బోధనా మాధ్యమంపై చాలా పరిణామాలు జరిగాయి. రాష్ట్రప్రభుత్వం మండల మరియు జిల్లా పరిషత్ యాజమాన్యాలలో మరియు నేరుగా రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న పాఠశాలలలో వచ్చే విద్యాసంవత్సరం నుండి మాతృభాషా మాధ్యమాన్ని పూర్తిగా తొలగిస్తూ ఆంగ్ల మాధ్యమాన్ని తప్పనిసరి చేస్తూ గత సంవత్సరం నవంబర్ 5వ తేదీన 'ప్రభుత్వ ఆదేశం' 81ని అలాగే అనంతరం చిన్న సవరణతో దాని స్థానంలో జి.ఒ 85ని తీసుకురావడంతో రాష్ట్రంలో పెద్ద చర్చ ప్రారంభం అయింది. ఇప్పుడు జి.ఒ 85 కు వ్యతిరేకంగా ఉద్యమాలు కూడా నడుస్తున్నాయి. ఆంగ్ల మాధ్యమం విషయంలో జి.ఒ ఇవ్వడమే కాక ఒక చట్టాన్ని కూడా తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. అధికార పార్టీకి ఉన్న సంఖ్యాబలం వలన శాసన సభలో సంబంధిత బిల్లు ఆమోదం పొందినా వామపక్ష యం.ఎల్.సిలు మరియు ప్రతిపక్ష యం.యల్.సిలు అధికంగా ఉన్న శాసన మండలి బిల్లును వెనక్కి తిప్పి పంపింది. అయితే. శాసన మండలి సవరణలను తిరస్కరిస్తూ శాసన సభ మరల బిల్లును ఆమోదించింది. ఏదేమైనా బిల్లు ఇంకా చట్టం కాలేదు.

### ప్రభుత్వ జిత్తులు

మరొకవైపు జి.ఒ 85కి వ్యతిరేకంగా రాష్ట్ర హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం నడుస్తున్నది. ఆంగ్ల మాధ్యమాన్ని బలవంతంగా రుద్దుతున్న జి.ఒ 85ని కోర్టు రద్దుచేయవచ్చనే ఆందోళన ప్రభుత్వానికి ఏర్పడింది. అందుకే ఆదరాబాదరాగా మాధ్యమాన్ని ఎంచుకునే అవకాశాన్ని తల్లిదండ్రులకు ఇస్తూ వారిని మాధ్యమాన్ని ఎంచుకోమని కోరుతూ జనవరి 21న తమ ఎంపికను ఒక దరఖాస్తు ద్వారా తెలియజేయాలని ప్రభుత్వం ఒక మెమో విడుదల చేసింది. అయితే, ప్రభుత్వం రూపొందించిన నమూనా దరఖాస్తు ఆంగ్ల మాధ్యమం వైపు ఒరిగి ఉంది. దరఖాస్తు నమూనా రూపొందించడంలో ప్రభుత్వం చూపిన జిత్తులమారి తనాన్ని ప్రక్కన పెడితే అసలు ఆవిధంగా బాలల తరపున మాధ్యమాన్ని నిర్ణయించే అధికారం ఇటు **ప్రభుత్వానికి గాని అటు తల్లిదండ్రులకు గాని లేదు అనేది ప్రధాన విషయం. బాలల తరపున రాజ్యాంగమే ఈ విషయంలో నిర్ణయం తీసుకుంది. ఎలిమెంటరీ విద్యను మాతృభాషలో పొందడం బాలల హక్కు అని, అందించడం ప్రభుత్వ బాధ్యత అని రాజ్యాంగం 351 ఎ అధికరణం చెప్తున్నది. తల్లి మరియు తండ్రి వేరువేరు భాషలకు చెందిన వారైనప్పుడు వారిలో ఎవరి భాషను వారి బాలలకు మాతృభాషగా పరిగణించాలో నిర్ణయించే పరిమిత అవకాశం మాత్రమే రాజ్యాంగం బాలల తల్లిదండ్రులకు కల్పించింది. మాతృభాషను ప్రక్కన పెట్టి బాలలకు ఆంగ్ల మాధ్యమాన్ని ఎంపికచేసే అవకాశం రాజ్యాంగం తల్లిదండ్రులకు కల్పించలేదు.** 2009లో వచ్చిన విద్యా హక్కు చట్టం కూడా 8వ తరగతి వరకు బాలలకు మాతృభాషలోనే విద్య అందించాలని నిర్దేశిస్తున్నది. విద్యాహక్కు చట్టం కూడా బాలల తరపున మాధ్యమాన్ని ఎంపికచేసే అధికారం ప్రభుత్వానికి గాని లేదా అటువంటి అవకాశం తల్లిదండ్రులకుగాని ఇవ్వలేదు. అయినా **రాష్ట్ర ప్రభుత్వం ఇటు రాజ్యాంగాన్ని గాని అటు విద్యాహక్కు చట్టాన్నిగాని పట్టించుకోకుండా ఆంగ్ల మాధ్యమ విధానాన్ని బలవంతంగా అమలుచేయడానికి ప్రయత్నిస్తున్నది.**

ఇక కోర్టు ముందున్న వ్యాజ్యం చాలా గందరగోళమైనది. ఈ వ్యాజ్యం మాతృభాషలో విద్యను పొందడం బాలల హక్కు అని దానిని ప్రభుత్వం అమలు చేయాలని కోరడం లేదు. బాలల తరపున మాధ్యమాన్ని నిర్దేశించే అవకాశం బాలల తల్లిదండ్రులకు ఉండాలని మాత్రమే జి.ఒ 85కి వ్యతిరేకంగా వ్యాజ్యం వేసినవారు కోర్టును కోరుతున్నారు. కోర్టు కేసును కొట్టివేస్తే జి.ఒ 85 అమలు అవుతుంది. కోర్టు జి.ఒ 85ను కొట్టివేసినా బాలల తరపున మాధ్యమాన్ని నిర్ణయించే అవకాశం తల్లిదండ్రులకు బదలాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రెండు సందర్భాలలో కూడా అది రాజ్యాంగానికి, విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగానే ఉంటుంది. కోర్టు సహజంగా వ్యాజ్యం పరిమితులలోనే తీర్పు ఇస్తుంది. ఈ తీర్పులో కోర్టు మహా అయితే జి.ఒ 85ను రద్దుచేస్తుంది కాని విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయమని నిర్దేశించదు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న బాలల తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో ఆంగ్ల మాధ్యమాన్నే కోరుకుంటారనడంలో సందేహం లేదు. **హైకోర్టు సదరు జి.ఒ ని కొట్టివేసినా తల్లిదండ్రుల ఎంపికపై ఆధారపడి మాధ్యమ విషయాన్ని పాఠశాలల వారిగా ప్రభుత్వం అమలు చేయగలదు. ప్రభుత్వం తీసుకు వచ్చిన బిల్లు చట్టం అయినా కాకపోయినా, ప్రభుత్వం ఇచ్చిన జి.ఒ కొట్టివేయబడినా ప్రభుత్వ విధానం అమలు జరిగే దురదృష్ట పరిస్థితి ఉంది. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలో విద్యాహక్కు చట్టం ప్రకారం మాతృభాషా మాధ్యమాన్ని అమలుచేయమని ఇంతవరకు కోర్టులో ఏ వ్యాజ్యం దాఖలు కాలేదు.**

అత్యధిక ప్రజలు ఆంగ్ల మాధ్యమాన్ని కోరుకోవడమే అసలు సమస్య. ప్రజలను ఆ విధంగా తయారు చేయడంలో ప్రైవేటు యాజమాన్యాలు మరియు అధికార పార్టీలు విజయవంతమైనాయి. కార్పోరేటు సంస్థలు ఆంగ్ల మాధ్యమాన్ని ఒక అదనపు ఆకర్షణగా

ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు
9866128846



International Mother Language Day 2020

# స్థానిక భాషలే అభివృద్ధికీ, శాంతిభద్రతలకూ సయోధ్యకూ మూలం

2020 సంవత్సరంలో, ఐరాస, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా "స్థానిక భాషలే అభివృద్ధికీ, శాంతిభద్రతలకూ సయోధ్యకూ మూలం" అనే ఏకవాక్యాన్ని ప్రధానాంశంగా స్వీకరించింది.

1952 ఫిబ్రవరి 21 న అప్పటి అవిభక్త పాకిస్థాన్ తూర్పు పాకిస్తాన్లో అమలు చేస్తున్న ఉర్దూ ఆధిపత్యానికి నిరసనగా బెంగాలీలు చేపట్టిన మాతృభాషోద్యమ పోరాటంలో పాకిస్థాన్ జరిపిన హత్యా కాండలో ప్రాణాలు కోల్పోయినవారి స్మృతికి గుర్తింపుగా ప్రతియేటా ఫిబ్రవరి 21న ప్రపంచ దేశాలు అన్నీ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవాలని 1999లో ఐరాస సూచించింది. 2000 సంవత్సరంలో మొదలై ఇప్పటివరకూ 20 మాతృభాషా దినోత్సవా లను జరుపుకున్నాం. వీటన్నిటికీ మూలం మాతృభాషలో ప్రాథమిక విద్య, తెలిసిన భాషలో చదువు, భాషావైవిధ్యం – మానవ మనుగడకు అనివార్యం అనే విషయాలే.

ఐరాస, భాషా వైవిధ్యం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, స్థిరమైన అభివృద్ధికి భాషా వైవిధ్యమూ పలుభాషల వాడకమూ అవసర మని గుర్తుచేసే విధంగా ప్రతి యేటా ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని వీలైనన్ని భాషలలో జరుపుకోవాలని సభ్య దేశాలను కోరుతోంది.

**'యునెస్కో' డైరెక్టర్ జనరల్ ఆడ్రీ అజౌలే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందేశంలో ఇలా అన్నారు:**

*భాష ప్రసార సాధనం మాత్రమే కాదు, ఇది మనలో మిగిలిన మానవతా విలువలకూ, నమ్మకాలకూ ఇంకా మన ఉనికికి గుర్తింపు నిచ్చే వ్యవస్థ. భాష ద్వారానే మనం మన అనుభవాలను పంచు కుంటాం, అనూచానంగా వస్తున్న సంప్రదాయాలను కింది తరాలకు అందిస్తాం, వేల యేండ్లగా సంపాదించిన జ్ఞానాన్ని యువతరానికి ప్రసారం చేస్తాం. భాషావైవిధ్యం విశ్వవ్యాప్తంగా ఉన్న మానవ జీవన శైలిలో ఉన్న అమిత వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తోంది.*

**విద్యలో మాతృభాషకు ప్రాముఖ్యత:**

ప్రస్తుతం, ప్రపంచీకరణ పేరుతో రోజురోజుకూ కనుమరు గవుతున్న భాషలు ఎక్కువ అవుతున్నందున భాషా వైవిధ్యానికి ఎక్కువగా ముప్పు పొంచి ఉంది. ప్రపంచవ్యాప్తంగా జనాభాలో 43 శాతం మందికి వారి మాతృభాష లేదా వారు అర్థం చేసుకునే స్థానిక భాషలో విద్యను పొందలేకపోతున్నారు. కారణం, భాషలపట్ల అవగాహన కొరవడినవారి చేత అమలుచేస్తున్న భాషా ప్రణాళికలే. ఏదేమైనా, మాతృభాష ఆధారిత బహుభాషా విద్యలో దాని ప్రాముఖ్యతపై పెరుగుతున్న అవగాహనతో, ముఖ్యంగా ప్రారంభ పాఠశాల విద్యలో, ప్రజా జీవితంలో మాతృభాష అభివృద్ధికి మరింత నిబద్ధతతో పురోగతి సాధించాలి.

2020 సంవత్సరంలో, ఐరాస అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ ప్రధానాంశంగా "స్థానిక భాషలే అభివృద్ధికీ, శాంతిభద్రత లకూ సయోధ్యకూ మూలం" అని ప్రకటించి ప్రచారం మొదలెట్టింది. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ ముఖ్యోద్దేశం, ప్రతి దేశం, ఆ దేశంలోని "మాతృభాషలను పరిరక్షించడం, అన్ని అల్పసంఖ్యాక వర్గాలవారి భాషలకూ రక్షణ కల్పించడం.

ఇందులో భాగంగానే, "మాతృభాషలలో విద్య మానవ జీవితా లను మార్చివేస్తుంది" అనే విషయమే ఐరాసవారి ప్రధాన ఆశయ సాధనంగా ఉంది. ఐరాసవారి వ్యూహంలో, ఇది పేదరికాన్ని పార దోలి బతుకుబాటను అభివృద్ధి దిశగా నడిపించే సాధనంగా ఉంటుం దనేది నిర్వివాదాంశం. ఇదే విషయాన్ని విద్య2030 విధానచర్య.

మాతృభాష ద్వారా విద్య సృజనాత్మకతను పెంపొందిస్తుంది సమాజంలో అసమాన ఆర్థిక అస్థిరతతో దెబ్బతిని అనూహ్య మార్పు లకులోనైన జాతులకు, భాషా వారసత్వ గుర్తింపు సమైక్యతకు ఆధా రంగా ఉంటుంది. దీనిద్వారా వచ్చిన సృజనాత్మకతే సంఘటిత, సమగ్ర బహుళ సమాజాలను నిర్మించడానికి దోహదం చేస్తుంది. వారసత్వం మరియు సృజనాత్మకత రెండూ శక్తిమంతమైన, వినూత్న సంపన్న జ్ఞాన సమాజాలకు పునాదులు వేస్తాయి.

బలమైన సాంస్కృతిక భాగస్వామ్యం లేకుండా ఎటువంటి అభివృద్ధీ స్థిరంగా ఉండదని ఐరాస నమ్ముతోంది. వివిధ జాతుల సంస్కృతుల మధ్య పరస్పర గౌరవం ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో సాగే చర్చల ఆధారంగా జరిగే అభివృద్ధికి మానవీయ కోణంతో సాగే విధానం మాత్రమే శాశ్వత, సమగ్ర సమాన ఫలితాలకు దారి తీస్తుంది. ఐతే, ఇప్పటి వరకూ, అభివృద్ధి ప్రణాళికలలో సంస్కృతికి తగినంత ప్రాధాన్యం లభించలేదు. కారణం, మాతృభాషల ప్రాధాన్యం గత కొద్ది కాలంగా తగ్గుతూ రావడమే. మాతృభాషలే సంస్కృతికి సేతువులు.

**మీరు అర్థంకాని భాషలో ఎలా నేర్చుకొంటారు?**

ఇంట్లో మాట్లాడే భాషలోనే నాణ్యమైన విద్యను అందించాలి. అయితే, ప్రస్తుత ప్రపంచంలో కోట్లాదిమంది ఈ కనీస అవకాశాన్ని పొందలేకపోతున్నారు. ఐతే ఇలా పరభాష ద్వారా సాగే చదువు

డా॥దాసరి రామకృష్ణ ప్రసాదు
9885051179

# తెలుగు మాధ్యమ విద్య నాశనానికి కారణం ఎవరు?

ఎంతోమందిమి భయపడుతున్నట్లుగానే తెలుగు మాధ్యమానికి అంత్యక్రియలు జరగబోతున్నాయి. 'తాంబూలాలు ఇచ్చేశాం తన్నుకు చావండి' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చెప్పేశారు.

**అట్లూరి పురుషోత్తంగారి పుస్తకం :**

నా పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ తెలుగు మీడియంలోనే చదివాను. 1974 లో ఎం.బి.బి.ఎస్. లో చేరాను.

అక్కడ నా తరగతి సహచరులు 150 మందిలో ఇంగ్లీష్ మీడియం నుండి వచ్చినవారు 20 మంది లోపే. ఇంగ్లీష్ లో మాట్లాడటంలో మాత్రం ఇంగ్లీషు మీడియం నుండి వచ్చిన వారు మెరుగ్గా ఉండేవారు. తెలుగు మీడియం వారు ఆంగ్ల మాధ్యమంలో వైద్యవిద్యను అభ్యసించడంలో మొదటి మూడు నాలుగు నెలలు తప్పితే ఆ తరువాత ప్రత్యేకమైన ఇబ్బందులేమీ పడలేదు.

1978 లో అట్లూరి పురుషోత్తం గారు రాసిన 'మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఎందుకు'– అనే శీర్షిక క్రింద విశాలాంధ్ర ఆదివారపు సంచికలో వచ్చిన వ్యాసాల పరంపరను చదివాను. ఈ వ్యాసాలన్నింటినీ కలిపి ఆ తరువాత 'మాతృభాషలో ప్రాథమిక విద్య' అనే పేరుతో పుస్తకంగా ప్రచురించారు. "పిల్లలు తమకు తెలిసిన భాషలో('మాతృభాష' లేదా 'సొంత భాష') తెలియని విషయాలైన సైన్స్, సోషల్, లెక్కలను తెలుసుకోవడం తేలిక గానీ, తెలియని ఇంగ్లీషులో తెలియని సైన్స్, సోషల్, లెక్కలను ఎలా తెలుసుకుంటారు? అనేది పురుషోత్తం గారి ప్రశ్న. **ఇంగ్లీష్ మీడియం విద్య వలన బట్టీపట్టి అప్పచెప్పడం, రాయడం అలవాటవుతుంది. పోషణ లేని పసిబిడ్డ వలె ప్రశ్న చచ్చిపోతుంది. దాంతో ప్రతిభ కుంటుతూ ఉంటుంది. ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివే తెలుగు పిల్లలు, అంతే వసతులుండి సమర్ధవంతంగా నిర్వహింపబడే తెలుగు మీడియం పాఠశాలల విద్యార్థుల కంటే మేథాశక్తి లోనూ, విజ్ఞానం లోనూ వెనుకబడే ఉంటారు. సృజనాత్మకత తగ్గిపోయి మన సమాజానికి చాలా నష్టం జరుగుతుందని ఆ పుస్తకం ద్వారా నిరూపించారు.** ఇంగ్లీష్ మీడియంలో చదివి ఉన్నత స్థితిలో ఉన్న వారిని ఉదాహరణగా చూపించి అందరూ అలానే చదవాలనే మొండి వాదన కొంతమంది చేస్తుంటారు. విద్య, వైజ్ఞానికపరమైన ఆసక్తి, గ్రహణ శక్తి (Academic interest) గల మేధావులైన పిల్లలు కొద్ది శాతమే ఉంటారు. వీరు బలమైన గిత్తల్లాంటివారు. ఏటికెదురీద గలవారు. చక్రాలు లేని బండిని కూడా బలమైన గిత్తలు ఎలా లాగ గలవో అలానే వీరు ఏ మీడియంలో బోధించినా తమ ప్రతిభను చూపగలరు. ఆంగ్ల మాధ్యమంతో ఇబ్బంది పడని ఈ కొద్ది మంది ఐదారు శాతం పిల్లల కోసం మిగిలిన పిల్లలందరినీ హింసించడం సరికాదు.

మాతృభాష ద్వారా విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకుంటారు. పరభాషా మాధ్యమ పాఠశాలల్లో విషయం ద్వారా పరభాషను నేర్చుకుంటారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా పిల్లలకు ఎంత హాని జరుగుతుందో లోతుగా ఆలోచిస్తే మాత్రమే బోధపడుతుంది. సామాన్యంగా ప్రతి వ్యక్తి తమ మాతృభాష లోనే ఆలోచిస్తాడు. ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్య గరపినప్పుడు ఇంగ్లీష్ లో బోధించిన దానిని విద్యార్థి ముందుగా మనసులో తెలుగులోకి తర్జుమా చేసుకుని ఆలోచిస్తాడు. తరువాత ఆలోచించిన దానికి తిరిగి ఇంగ్లీష్ లోనికి తర్జుమా చేసుకుని సమాధానం చెప్తాడు. ఈ క్రమంలో ఎంతో శ్రమ, కాలం వృధా కావటంతో పాటు విజ్ఞాన సముపార్జన కూడా కుంటు పడుతుంది. ఆంగ్ల మాధ్యమం బదులలో చదివే విద్యార్థులకు వారికి తెలియకుండానే మాతృభాష మీద, మాతృదేశం మీద న్యూనత కలుగుతుంది. అమెరికా, ఇంగ్లాండ్ వంటివి మాత్రమే గొప్పవని, ఇంగ్లీష్ భాషే గొప్పదని మన భాష, మన దేశం ఎందుకూ పనికిరావనే చిన్న చూపు ఏర్పడుతుంది. మన భాష, మన దేశం మీద అభిమానం లేని బానిస మనస్తత్వం దేశాభ్యుదయానికి, స్వాతంత్ర్యానికి పెద్ద ఆటంకంగా తయారవుతుంది.

**నా అనుభవం:**

ఆడుతూ పాడుతూ కొత్త విషయాలను నేర్చుకోవలసిన బాల్యాన్ని బట్టీయం చదువులతో హింసించి నాశనం చేయడం బాధగా ఉండేది. అప్పటినుండి తెలుగు పిల్లలు తెలుగు మీడియంలోనే చదవాలని ప్రచారం చేస్తూ వచ్చాను.

1978 నుండీ ఈ రోజు వరకు ప్రతిరోజూ కనీసం ఒక్కరితో నన్నా ఈ విషయం మాట్లాడడం నియమంగా పెట్టుకుని పాటిస్తున్నాను. చల్లపల్లి లోని ప్రతి స్కూలుకూ ఇంగ్లీష్, తెలుగు రెండు మాధ్యమాలూ ఉండేవి. మా ఊర్లోనే కాకుండా చాలాచోట్ల ఉన్న స్కూలు యాజమాన్యాలను "పిల్లలు ఏ మీడియంలో బాగా చదువుతున్నారు" అని తరచుగా అడుగుతుండేవాణ్ణి. "తెలుగు మీడియం పిల్లలకే సబ్జెక్టు లపై అవగాహన పట్టు బాగా ఉంటుంది కానీ ఎక్కువమంది తల్లితండ్రులు ఇంగ్లీష్ మీడియమే కోరుకుంటు న్నారు కాబట్టి మేము ఇంగ్లీష్ మీడియం కూడా నడుపుతున్నాము" అని చెబుతుండేవారు. "మరి ఇంగ్లీష్ మీడియం పిల్లలకు వారికి అర్ధమయ్యేటట్లు ఎలా నేర్పుతున్నారు?" అని అడిగితే – పాఠాన్ని తెలుగులోనే చెప్పి, ఇంగ్లీష్ లో నోట్స్ చెబుతాము అని చెప్పేవారు. ఏ మీడియంలో చేరడం అనేది తల్లితండ్రుల ఎంపిక తప్పితే పిల్లల ఎంపిక కాదు. కానీ **పల్లెటూరు పిల్లలు తల్లితండ్రుల మెప్పు కోసం, టీచర్ల మెప్పు కోసం ఇంగ్లీష్ మీడియంలో చదువుతూ ఎంతో కష్టపడి బట్టీబట్టి పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవలసి రావడం చాలా బాధాకరమైన విషయం.**

అందుకే తల్లితండ్రులకు అవగాహన కల్పించడానికి 1990 లో అట్లూరి పురుషోత్తం గారితోనూ, 2001 లో విరసం బాల సుబ్రహ్మణ్యం గారితోనూ బహిరంగ సమావేశాలను నిర్వహించాం.

దివికుమార్
9440167891

# సృజనాత్మకశక్తులు వికసించేది మాతృభాషలోనే!!

**మాతృభాషా మాధ్యమ ఆవశ్యకతను నొక్కి వక్కాణించాల్సిన పరిస్థితులు దాపురించిన కారణాన మమ్ములను కొందరు ఇంగ్లీషు భాషా ద్వేషులు అనుకుంటున్నారు. అది నూటికి నూట యాభై పాళ్ళు అబద్ధం. ఎవరైనా తమకు సాధ్యమైనన్ని భాషలు నేర్చుకోవడం చాలా మంచిది. అసలు సమస్య ఇతర భాషలు నేర్చుకోవటంలో లేదు. ఎలా నేర్చుకోవాలి అని తెలుసుకోవడంలోనే ఉంది.**

ఏ పరాయి భాష అయినా మాతృభాష ద్వారానే సులువుగా, బాగా నేర్వవచ్చు!! ప్రపంచ దేశాలన్నీ పాటిస్తున్న, పాటించిన నియమం ఇదే. ఐక్యరాజ్యసమితి పదే పదే వక్కాణిస్తున్న, ప్రపంచ దేశాలకు సందేశం ఇస్తున్న భాషా సూత్రం ఇదే. 70 ఏళ్ళ క్రితపు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ కమిషన్ నుండి ఇటీవల విడుదలయిన కస్తూరి రంగన్ విద్యా కమిషన్ వరకు నివేదికలు చెప్పినది కూడా ఇదే!

1964-66ల నాటి కొఠారి విద్యాకమిషన్ అయితే, అత్యంత స్పష్టంగా, మాతృభాషా మాధ్యమంలోనే చదువులు అని మాత్రమే కాక అందరికీ ఒకే తరగతి గది లోనే చదువులు అని కూడా నివేదించింది. దానర్థం కలిగినవారి సంతానం-లేనివారి సంతానం, పెద్ద కులాలు-చిన్న కులాలు అనే భేదం లేకుండా అందరూ ఒకే తరగతి గదిలో మాతృభాషలో చదువుకుంటే నూతన తరాలలో పెంపొంద వలసిన జాతీయ సమైక్య భావన, సమగ్రతను సంతరించుకో గలుగుతుందని ఎంతో ఆశతో చెప్పారు. కానీ తరగతిగదులు వేరైన నాటినుండి, విద్యా ప్రైవేటీకరణ పేరుతో రెండు 'గ్లాసుల' చదువులు మొదలైన నాటినుండి నూతన తరాలలో, మరీ ముఖ్యంగా ఉన్నత విద్యావంతులలో కుల, మత ప్రాంతీయ విభేదాలు విద్వేషాలు పెచ్చరిల్లిపోవడం అత్యంత నీచరూపాల్లో నేడు చూస్తున్నాం. ఒక మనిషిని ద్వేషించాలన్నా ప్రేమించాలన్నా "కులం" ప్రాతిపదిక కావటం కన్నా నైచ్యం, సాంస్కృతిక పతనం మరి ఏముంది?

దీనంతటికీ ఒక ముఖ్య కారణం-'మాతృభాషలో, ఒకే తరగతిగదిలో అందరికీ విద్య' లేకపోవటమే!! ఇంకా స్పష్టంగా చెప్పాలంటే పై రెండింటిని, 1. మాతృభాషలో విద్య 2. ఒకే తరగతి గదిలో విద్య - లేకుండా చేయడమే!!

మాతృభాషలో విద్యా బోధన అన్నది ఒక సెంటి మెంట్- అంటే భావోద్వేగాల- సమస్యగా చాలా మంది భావిస్తు న్నారు. అది అంటే మాతృభాషలో విద్యాబోధన శాస్త్రమే కానీ సెంటిమెంట్ కాదు. ఒక ఉదాహరణ చెప్తాను.

గ్యాస్‌స్టవ్‌లు వాడుతున్న నేటి కాలంలో మనందరం నీళ్లు కాచుకోవడానికి స్టీలుపాత్రలు వాడుతున్నాం. మనలో ఎక్కువమందిమి చిన్నతనంలో పొంత కుండలు వాడిన వాళ్ళమే అయి ఉంటాం. ఇప్పుడు నీళ్లు కాచుకోవడానికి మట్టికుండలు ఎందుకు వాడుకోవడం లేదు? మనందరికీ తెలుసు. మట్టికుండతో అయితే ఎక్కువ గ్యాస్ ఖర్చు అవుతుందని. అదే స్టీలు పాత్రలో అయితే తక్కువ గ్యాస్ తో సులువుగా పని జరిగిపోతుందనీ!! ఆ సులువుకు మూల కారణం సెంటిమెంటు కాదు. శాస్త్రం! ఏమిటది? ఉష్ణానికి విద్యుత్‌కి మంచి వాహకాలు చెడ్డ వాహకాలు ఉంటాయి. విద్యుత్తు ఇనుప తీగలనుండి కూడా ప్రవహిస్తుంది. కానీ రాగితీగలువాడితే (వెండి తీగలు అంత కన్నా మంచివి అనుకోండి) తక్కువ నష్టంతోనూ, ఇనుప తీగలు వాడిదే ఎక్కువ నష్టంతోనూ విద్యుత్ ప్రసరణ జరుగుతుంది. వాటినే మంచి వాహకాలు చెడ్డ వాహకాలు అంటారు. భాషకూడా ఒక వాహకమే. సజీవ వాహకం కనుక దాని చెడు ఫలితాలు చాలా తీవ్రంగానూ విస్తృతంగానూ ఉంటాయి.

తెలిసిన జ్ఞానం ద్వారా తెలియని జ్ఞానాన్ని, తెలిసిన భాష ద్వారా తెలియని భాషను నేర్చుకోవడమే శాస్త్రం!! తెలుగు భాషకు ఎంతో సేవచేసిన సి.పి.బ్రౌన్ తెలుగుభాషని తెలుగుద్వారా నేర్చుకోలేదు. తన మాతృభాషపై ఇంగ్లీష్ ద్వారా నేర్చుకున్నాడు. ఆయనే కాదు సాధారణంగా బాగా సులువుగా నేర్వాలంటే ఎవరైనా చేసేది అదే.

తెలుగునాట ఆంగ్లమాధ్యమం చదువులు ముమ్మరంగా మొదలై 40 ఏళ్లు గడిచిపోయింది. సుమారు 17 లేక 18 ఏళ్ళపాటు ఆంగ్ల మాధ్యమంలోనే చదువుకున్నప్పటికీ నూటికి తొంభైమంది తప్పులు లేకుండా సెలవుచీటీ కూడా ఆంగ్లంలో రాయలేని పరిస్థితులున్నాయి. అందుకు విద్యా వ్యవస్థ వైఫల్యం కూడా ఒక కారణం. ఫలితంగా జరిగింది ఏమిటి? గడిచిన 40 ఏళ్లుగా ఇటు తెలుగూ రాని, అటు ఇంగ్లీషూరాని మూడు తరాలను మనం సృష్టించుకున్నాం. ఈనాడు తెలుగులో కథ, వ్యాసం, నవల లాంటివి రాస్తున్న వారిలో నూటికి 99 మంది తెలుగు మాధ్యమంలో చదివినవారయి ఉంటారు. రచయితలు అంటే తమ ఆలోచనలను అక్షరబద్ధం కావించే సృజనాత్మకజీవులు. ఎవరికైనా ఆలోచనలు ఆంతరంగిక భావ సంఘర్షణలు మాతృభాషలోనే కదా జరిగేది!! గడిచిన 40 ఏళ్లుగా ఇంగ్లీషు మాధ్యమంలో చదువుకున్న తెలుగువారు కోటిన్నర మందికి పైగా ఉంటారు. వారిలో లక్షకొక్కరి నయినా ఆంగ్లంలో రాసే రచయితలను చూపించగలమా? ఎందుకు సాధ్యపడటం లేదు? వారికి తాము చదువుకున్న ఇంగ్లీషు సరిగా రాక, మాతృభాషపై తగినంత పట్టు లభించక విషయ పరిజ్ఞానము, భావ వ్యక్తీకరణ సామర్థ్యమూ తరిగిపోయినందువల్లే. సారాంశం ఏమిటి? సృజనాత్మక శక్తులు వికసించేది మాతృభాషలోనే!! సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు లొంగిపోయిన పాలకులకు, వారిని వారి విధానాలను ప్రశ్నించే సొంత ఆలోచనా తత్వంకల తరాలు పెరగ కూడదనే అనుకుంటారు. వారి పాలనా వైఫల్యాలను ప్రశ్నించేవారు పుట్ట కూడదనే అనుకుంటారు. ఇక ఆలోచించుకోవలసింది మనమే. భవిష్యత్తు తరాలను, వారి సృజనాత్మకశక్తిని పెంపొందించుకుందామా, విధ్వంసం కావించుకుందామా??

(మాతృభాషా మాధ్యమ వేదిక నిర్వహణలో10 జనవరి 2020 నాడు విజయవాడ పుస్తక మహోత్సవ ప్రధాన వేదికపై నిర్వహించిన సభలో జనసాహితి అధ్యక్షుడు దివికుమార్ చేసిన ప్రసంగ సారాంశం)

డా॥సిరి

# అక్షర ప్రవంతి

**ఘనీభవించిన హిమనీనదం ఒక్కొక్క నీటి చుక్కగ కదిలి, మేఘాల మేనాపై తరలి వచ్చిన చినుకుల్ని కలుపుకుని, ఏరులుగా మారి, ప్రవాహమై కదిలినట్టు –, దరిచేర్చు దారి తెలియక, మెదడు పొరల్లోనే దాగిపోయిన ఘనమైన ఆలోచనలన్నీ, మేఘాలై మనసు గగనాన తేలిపోతున్న భావనలన్నీ, కాస్త వెన్ను తట్టగానే, అక్షర చినుకులుగా, తడి నీటి చుక్కలుగా మారి, కథల ఏరుగ ప్రవహిస్తున్నాయి. హోరెత్తిన ఈ ఏరులో, గుండెని తడిసేసే, మనిషి లోని చెడుని కడిగేసే కెరటాలెన్నో – ఒక్కో కెరటం ఒక్కో కథ చెబతుంది. ఒక్కో కథ పిల్లల ఆలోచన స్థాయిని, తెలుగు భాషపై వారికున్న ప్రేమని, వారి ఊహాశక్తిని, కల్మషం ఎరుగని వారి స్వచ్ఛమైన మనసుని, మనముందుంచుతుంది. ఈ కథలు చదువుతుంటే, 'అసలు పిల్లలేనా ఇలాంటి గొప్ప కథలు వ్రాసింది'– అని అనిపించక మానదు. అవును మరి, మనకు పిల్లలంటే ఆటపాటలే, అల్లరే. మనం చెప్పేది వారికర్థమైతే చాలనుకుంటాం. వారి స్థాయికి దిగి మాట్లాడుతున్నాం అనుకుంటాం. కానీ పిల్లల మనసులో ఎన్ని గొప్ప ఆలోచనలుంటాయో, ఎన్ని లోతైన భావనలుంటాయో, వారి భావోద్వేగాలూ, వారిలో దాగున్న ప్రతిభ, తపన – వీటన్నింటిని అంచనా వేయడంలో మనం చాలా వరకు వెనుకబడే ఉంటాం. కానీ పిల్లల్లో ఎటువంటి భేషజాలు ఉండవు. మనము వారిని గుర్తించలేదన్న కోపమూ ఉండదు. వారు, తాము నవ్వినంత హాయిగా, స్వచ్ఛంగా తమ భావనలను వ్యక్త పరుస్తుంటారు. ఆ భావాలకు అక్షరరూపాలే, పుస్తక సంకలనాలుగా వెలువడిన పది జిల్లాల బడి పిల్లల కథలు. ఒక్కో జిల్లా కథా సంకలనాన్ని పలకరిస్తే, ఎన్నో ముచ్చట్లని మనతో చెబుతాయి. కథలై మనల్ని అల్లుకుంటాయి.**




ఏ చెట్టుకి ఆక్సిజన్ అనే పదం తెలుసు? కానీ అది నిరంతరాయంగా అందిస్తూనే ఉంటుంది, మన ప్రాణంలో ఆయువై నిలుస్తూనే ఉంటుంది. అటువంటి సహజత్వంతోనే పిల్లలు సాహిత్యాన్ని సృష్టిస్తున్నారు. ఎదురేదీ ఆశించకుండా గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రయత్నానికి రూపమే, "రంగారెడ్డి జిల్లా బడి పిల్లల కథలు". బోయిని అజయ్ వ్రాసిన 'బాలవాక్కు', ఎన్.ప్రవళిక వ్రాసిన 'ధరిత్రి కాలుష్యం', సి.హెచ్. దీక్షిత వ్రాసిన 'పొదుపు' తాను పెంచు కున్న గేదె గురించి యజమాని ఆలోచించే తీరు, వారిద్దరికీ ఒకరిపై ఒకరికున్న ప్రేమను తెలుపుతూ, ఎం.డీ.ఇర్ఫాన్ వ్రాసిన 'రాముడు', వ్యవసాయం గురించిన ఒక ముఖ్యమైన విషయాన్ని చక్కగా వివరిస్తూ, కె.వరుణిక వ్రాసిన 'వేపచెట్టు', ఎస్. మానస వ్రాసిన 'తల్లిదండ్రుల ప్రేమ', బి. కల్పన వ్రాసిన 'కుటుంబ విలువలు', ఇలా ఒక్కో కథ, ఒక్కో అంశాన్ని మన ముందుంచుతుంది.

★

పిల్లలకి పశు పక్ష్యాదులంటే ఎంతో ప్రేమ. జంతువుల పట్ల మమకారం, ఇష్టం. వాటిని తమ స్నేహితుల్లాగే భావిస్తుంటారు. ఆ ప్రేమను అణువణువునా నింపుకున్న కథలు, "మెదక్ జిల్లా బడి పిల్లల కథలు" పుస్తకంలో దర్శనమిస్తాయి. పాలేటి అంకిత వ్రాసిన 'కోతిలో వచ్చిన మార్పు', ఎం.డి.అఫ్రిన్ వ్రాసిన 'యువరాణి జాలి గుణం', తెలిసిన విషయాన్నే కొత్త కోణంలో ఆవిష్కరించిన బి. మానస వ్రాసిన 'కృతజ్ఞత', సర్కార్ బడి (ప్రభుత్వ పాఠశాల)గొప్పతనం చెప్పే, మమత వ్రాసిన 'తండ్రిమార్పు', నేత్రదానం ఆవశ్యకతను తెలుపుతూ, కె.భవాని వ్రాసిన 'నేత్ర దానం', సందిల శ్రీలత వ్రాసిన 'స్ఫూర్తి'– నిజంగానే ప్రతీ మనసులో స్ఫూర్తిని నింపుతాయి.




పిల్లల వెనుకటిలా లేరు. చెప్పిన ప్రతీకథకల్లా ఊ కొట్టే రోజులు పోయాయి. వారి ఆలోచనా విధానం మారింది. విషయాన్ని చూసే తీరు మారింది. "అసలీ కథ ఇలాగే ఎందుకుండాలి? మనలో మార్పు వస్తే, కథలో కూడా మార్పు వస్తుంది" అనే దృక్పథంతో ఆలోచిస్తున్నారు. అందుకే, ఎదుటివారిని బాధపెట్టే ముగింపులను మార్చి, మానవత్వానికి మంచి ఆలోచనకి జై కొడుతూ, తాము విన్న కథలకే కొత్త ముగింపు నిస్తున్నారు. అందుకు ఉదాహరణే, "హైదరాబాద్ జిల్లా బడి పిల్లల కథలు" పుస్తకంలో కొలువైన ఎం. ఊర్వసి వ్రాసిన 'ఆదర్శం' అనే కథ. రేష్మ వ్రాసిన 'టీ రాము' కృషితో నాస్తి దుర్భిక్షం అని చెబితే, ఎన్.శివకుమార్ వ్రాసిన 'ఓపెన్ చదువు' ప్రభుత్వం నడిపించే ఓపెన్ స్కూల్, కాలేజీల గురించి చెబుతుంది. బహుశా ఇటువంటి అంశం మీద ఇంత వరకూ ఎవరూ కథ వ్రాసి ఉండక పోవచ్చు. యు.బాల్‌రాజ్ వ్రాసిన



మధురాంతకం నరేంద్ర
9866243659

# విహారిగారి వసుధైక కుటుంబం



విహారిగారి కథలన్నీ చదివాక, ఆ కథలన్నింటిలోనూ ఆయన వ్యక్తిత్వం, లోకమంతా వ్యాపించిన గాలిలాగా, పరివ్యాప్తమై వుండడం గమనించాక, ప్రత్యేకంగా ఆయన వ్యక్తిత్వాన్ని పూర్తిగా, స్పష్టంగా పట్టిచ్చే కథేమిటని ప్రశ్నించుకుంటే, అందుకు సమా ధానంలా, 'వలయం' అనే కథ నా ముందు నిటారుగా నిలబడింది. తనను యెన్నికచేసిన కథల సంపుటికి, విహారిగారు ఆ కథనే మొదటి కథగా తీసుకోవడం వెనక, ఆ కథ తన సాహితీ జీవనానికి ముందుమాటగానో, భూమికగానో ఆయన భావించినట్టుగా నాకు తోచింది.

కొడుకు జీవితంలో యెదురుదెబ్బలు తగిలినప్పుడల్లా వాడికి తోడ్పడడం తండ్రి బాధ్యత. కొడుకు సమస్యల్ని తండ్రి పరిష్కరించడంలో ఆశ్చర్యమేముంటుంది? వ్యక్తిగత ప్రేమను సామాజిక ప్రేమగా పెంపొందించుకోవడంలోనే మనిషి గొప్పతనం ముడిబడి వుంటుంది. 'వలయం' కథలోని కథకుడు దూరపు బంధువుల యిబ్బందులకేగాదు, పరిచితులైన వాళ్ళెవరడిగినా, వాళ్ళకు తోడ్పడడం తనకి బాధ్యతగా భావిస్తారు. తన సహాయంవల్ల సుఖపడ్డవాళ్ళు, తనపట్ల కృతజ్ఞతల్ని వెల్లడించబోతే, అందులో తాను చేసిన పనేమీ పెద్దదిగాదని నమ్ముతాడు. అలా కాకుండా, యెవరైనా తాను కలగజేసుకోడంవల్ల యిబ్బందికి గురైతే, తాను తప్పేదైనా చేశానేమోనని తల్లడిల్లిపోతాడు. యెదుటి మనిషి మనస్సుకు నొప్పి కలగకుండా జాగ్రత్త పడుతూ, అతను అప్పజెప్పిన బాధ్యతను చిరునవ్వుతో, ఆత్మ విమర్శ చేసుకుంటూనే, చేసుకుపోతాడు. యీ బాధ్యతల వలయాల నుంచీ ఆ కథకుడు బయట పడాలని యెప్పుడూ అనుకోడు.

కుటుంబమనే మౌలిక సమాజం నుంచీ, ప్రపంచమనే విస్తృత సమాజం వరకూ, విహారిగారి సభ్యత్వ స్పృహ గాఢంగా ఆయన కథలన్నింటిలోనూ ప్రతిఫలిస్తూ వుంటుంది. కథకుడుగా ఆయన బాధ్యత గుర్తెరిగిన రచయిత అనీ, ఆ కర్తవ్య నిర్వహణ నుంచీ తప్పుకోవడం ఆయనకు అసాధ్యమనీ చెప్పడానికి అయిదు దశాబ్దాలుగా ఆయన నిర్విరామంగా రాస్తున్న రచనలే పెద్ద సాక్ష్యం.

1970-80 ల మధ్యలో ఆంధ్రపత్రిక, భారతి, ఆంధ్రప్రభ, యువ, జ్యోతి వంటి పత్రికల్లో మధ్య తరగతికి చెందిన రచయితలే పుంకాను పుంకాలుగా కథలు రాశారు. సహజంగా ఆ రచనల్లో మధ్య తరగతి మనుషుల వుత్థాన పతనాలే వస్తువులయ్యాయి. వాళ్లందరిలోనూ యిప్పటి వరకూ ఆపకుండా రాస్తున్న కథకులు విహారి గారొక్కరే! యెప్పుడూ జన జీవనంలో వొకడుగా మమేకంగావడం, తన అనుభవ పరిధిలోకొచ్చిన విశేషాలనంతా సాహిత్యీకరించడం ఆయన జీవన స్వభావంగా మారిపోయింది.

కథ చెప్పడంలో విహారిగారిది ప్రసన్న కథా కవితార్థ యుక్తే! ప్రసన్నంగా, స్నేహంగా, ఆర్ద్రంగా, భుజంపైన చెయ్యేసుకుని నడుస్తున్న స్నేహితుడు- కథ చెప్తున్నట్టుగా వుంటాయి ఆయన కథలు. మన తొలినాటి కథకులందరిలాగే విహారిగారిది గూడా మౌఖిక ధోరణి. చాలా కథల్లో కథ చెప్పే వ్యక్తి కథలోని పాత్రే అయి వుంటాడు. కొన్నిసార్లు ప్రధాన పాత్రగానూ, మరొకొన్నిసార్లు చిన్న పాత్రగానూ వుంటాడు. సర్వసాక్షి కథనం వున్న కథల్లో, రచయిత స్వభావం, వ్యక్తిత్వం, కథనంతా తీర్చిదిద్దుతుంది. అలా ఆయన కథలన్నింటిలోనూ పరుచుకున్న విహారిగారి వ్యక్తిత్వం, 'వలయం' కథలోని కథకుడి స్వభావానికి చాలా దగ్గరగా వుంటుంది. అతను మనుషుల్ని ప్రేమిస్తారు. ప్రకృతినీ, జీవితాన్నీ, గౌరవిస్తాడు. తాను సంతోషంగా వుంటూ, తన చుట్టూ వున్న వాళ్లని సంతోష పెట్టడమే ధ్యేయంగా జీవిస్తాడు. తన ప్రేమను తన కుటుంబానికి పంచినంత నిబద్ధతతోనే. మొత్తం సమాజానికీ పంచుతాడు. మంచిని గుర్తించి పూజిస్తారు. చెడును ప్రేమతోనే జయించాలని చూస్తాడు. మధ్య తరగతి పునాదులపైన విస్తరిల్లిన మన దేశపు సౌభాగ్యానికి, మధ్యతరగతి వాళ్ల మానవీయ విలువలే ఆధారమని చాటిస్తాడు. మధ్యతరగతిలో వుండే కుహనా విలువల్ని వదులుకునే మార్గాల కోసం అన్వేషిస్తాడు. యిదంతా వొక జీవన విధానం. విహారిగారి స్వాభావికమైన యీ జీవన విధానానికి పెరిగిన కొమ్మలూ, ఆకులూ, పువ్వులూ, పళ్లే ఆయన రచనలు.

వ్యక్తిగా సమాజంపైనా, మనుషులపైనా గౌరవమున్నట్టే, విహారిగారికి సాహిత్యమన్నా, పాఠకులన్నా చాలా గౌరవముంది. పాఠకుడి సమయాన్ని వృథాగానివ్వడాయన. కథకు అనవసరమనుకున్న అదనపు బరువుల్ని తీసుకురాడు. కథను యెంత చెప్పాలో అంతే చెప్తాడు. వొక వాక్యమైనా, పదమైనా అనవసరమన్నది లేకుండా జాగ్రత్త పడాలనుకుంటాడు. కథకు కావల్సిన కంఠ స్వరాన్నీ, శైలినీ సునాయాసంగా అందిపుచ్చుకుంటాడు. కథ ప్రారంభమయ్యాక అది పంచ కళ్యాణి గుర్రంలాగానో, నవ్వుల నదిలో పువ్వుల నావలాగానో, ఠీవిగా చివరి వరకూ సాగిపోయేలా చూస్తాడు. కథనంలో యెక్కడా గతుకులుండవు. ముగింపెప్పుడూ కథకు కొనసాగింపుగానే వుంటుంది గానీ, అతికించినట్టుగా వుండదు. ప్రతికథా వొక జీవన

ధారావాహిక

# జోగిని మంజమ్మ ఆత్మకథ 7




**కన్నడ మూలం**
డా. చంద్రప్ప సొబటి

**అనువాదం**
రంగనాథ రామచంద్రరావు
9059779289


( గత సంచిక తరువాయి...)

**గురువు చేసిపెట్టిన వంటకాలు తినేదాన్ని !**

ఇలాంటి కష్టాల్లో హగరిబొమ్మనహళ్ళి జోగమ్మలతో ఆరునెలలు కాలం గడిపాను.

బతుకుతెరువు కోసం, కడుపు నింపుకోవడం కోసం 'భిక్షమెత్తే' వృత్తిని వదల్లేదు.

ఆ కాలంలో చెరువుగట్టుకు 'అలసందుల' కోతలకు వెళ్ళడం, మా జోగమ్మలకు పెద్ద లాభదాయకమైన విషయం.

అలసందుల కోతల్లో రైతులు వేసిన రాశుల ముందు మా కొంగు చాపితే మాకు కావలసినన్ని అలసందులు తీసుకున్నా రైతులు ఏమీ అనేవాళ్ళు కాదు. అప్పటికాలంలో అలసందులు పన్నెండు రూపాయలకు కె.జి.వచ్చేవి. రైతుల్లో మా పట్ల అంతటి అభిమానం ఉండేది. నమ్మకమూ ఉండేది. అయితే ఇప్పుడు తగ్గింది.

ఒక రోజు మేము ముగ్గురం జోగమ్మలు అలసందుల కోసం తంబ్రళ్ళికి వెళ్ళాం. కాళవ్వ జోగమ్మ బృందంవారు కూడా అక్కడికి వచ్చారు. వాళ్ళు నన్ను చూశారు. అప్పుడు నాతో ఉన్న జోగమ్మలకు ఏమైందో తెలియదు. నన్ను వదిలి వెళ్ళిపోయారు. దాంతో నేను ఒంటరినయ్యాను. ఆ రోజు చాలా దుఃఖం కలిగింది. నేను తండ్రి, తల్లి, ఇల్లు వదిలి వచ్చిన రోజున కూడా అంత సంకటపడలేదు. ఆ సంకటంతోనే భిక్షాటన చేశాను. తుంగభద్ర నది ఒడ్డున తిరిగాను. ఎక్కడ కూర్చున్నా సమాధానం కాలేదు. అలాగని భిక్షం అడగకుండా ఊరక ఉండటానికి లేదు. అప్పులు పెరిగాయి. భిక్షం ముగించుకుని ఊరికి వెళదామని సాయంకాలం త్రంబళ్ళి బస్టాండుకు వచ్చాను. అక్కడ కాళవ్వ జోగమ్మ, వారి బృందంలోని వాళ్ళు ఉన్నారు.

నేను చాలా అలసిపోయాను.

నాలో దుఃఖం పొంగుకు వస్తోందని నాకు తెలుస్తోంది.

అయితే బలవంతంగా అదిమి పెట్టాను.

అయితే నా బాధ, నా దుఃఖం నా ముఖంలో కనిపిస్తోందని నాకు తెలుసు.

నేను దుఃఖంలో ఉంటే నా ముఖం ఎలా మారిపోతుందో వాళ్ళకూ తెలుసు. అయినా నన్ను పిలవలేదు. అప్పుడు సోమక్క జోగమ్మ, 'ఆ రోజు ఆ అమ్మాయి నీ మాటలు విని, మనల్ని నమ్మి, చిలకనట్టి వదిలి వచ్చేసింది. మనమే ఇలా చేస్తే ఎక్కడికి పోవాలి? అది తెలుసో, తెలియకో తప్పు చేసింది. ఇప్పుడు ఒంటరిదైంది. మన వెంట పిల్చుకునిపోదాం' అని అందట. అందుకు కాళవ్వ, 'లేదు, ఆమెకు దెబ్బ పడాలి. బాధలు అనుభవించాలి. కష్టపడితే జీవితం అంటే ఏమిటో తెలుస్తోంది. అప్పుడు పెద్దవాళ్ళు-చిన్నవాళ్ళు, తల్లి-తండ్రి, గురువు అందరు గుర్తువస్తారు. వాళ్ళ గొప్పదనం తెలిసొస్తుంది' అని చెప్పి అందరిని పిల్చుకునిపోయిందట. అయితే ఆ రోజు రాత్రి 'సోమక్కా, నువ్వు చెప్పిన మాట నేను వినలేదు. మంజమ్మ ఇల్లు చేరిందో లేదో?' అని కాళవ్వ బాధ పడిందట.

(నేను కాళవ్వ బృందంలో మళ్ళీ చేరిన తరువాత ఈ విషయం సోమక్క నాతో చెప్పింది)

ఇలా జరిగిన మరుసటి రోజు హరపనహళ్ళి సంతకు భిక్షానికి వెళ్ళాను. అక్కడ కాళవ్వ జోగమ్మల బృందం కనిపించింది. నన్ను చూసిన కాళవ్వ రమ్మని పిలిచి నాకు బుద్ధి చెప్పింది. అంతేకాకుండా సోమక్క జోగమ్మను నాకు జత చేసి గొల్లరహళ్ళిలో ఇల్లు తీసుకుని అక్కడే మమ్మల్ని ఉంచింది.

ఆ రోజు ఆమె ఆ ఊళ్ళో ఉంచినందుకే ఈ రోజు నాకు ఇల్లు దొరికింది. ఓటింగ్ కార్డు దొరికింది. అన్నిటిని మించి ఆమె నన్ను కళాకారిణిగా తీర్చిదిద్దింది. ఈ రోజు నేను ఏదైనా కళాసేవ చేసివుంటే లేదా కళారంగంలో ఏదైనా అభివృద్ధి సాధించివుంటే అదంతా ఆమె ఆశీర్వాదంతో మాత్రమే. ఆమె ఈ రంగంలో కళాసేవ చేసినందుకే నాకు గొప్పగొప్ప అవకాశాలు దొరికాయి. నిజానికి అవి గురువుకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ammanudi+February+2020**

* * *